# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 01-02-2022

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-02-01 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-02-02 | 2022-02-03 | 2022-02-04 | 2022-02-05 | 2022-02-06 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.9 | 31.2 | 31.3 | 31.3 | 31.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.4 | 20.5 | 20.7 | 20.4 | 20.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 85 | 86 | 82 | 87 | 88 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 64 | 62 | 61 | 63 | 60 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 5.0 | 3.0 | 4.0 | 4.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 160 | 180 | 180 | 180 | 180 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 2 | 2 | 2 | 2 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 31-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 20-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం మామిడిలో రసం పీల్చు పురుగులు ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా అసిఫేట్ 1.5 గ్రా. / లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వేరుశనగలో పొగాకు లద్దె పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది నివారణకు లార్విన్ 1 గ్రా/ లీ. నీటికి కలిపి ఎకరానికి పిచికారి చేయాలి

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగలో పొగాకు లద్దె పురుగు అక్కడక్కడ తొలిదశ లార్వాలు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ఎదిగిన లార్వాల నివారణకు లార్విన్ 1 గ్రా (లేక) ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.2 గ్రా./ లీ. నీటికి కలిపి ఎకరానికి పిచికారి చేయాలి. |
| వరి | • ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైకోఫాల్ 3-5 మి.లీ. (లేక) ప్రొపార్గైట్ 1 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | ప్రస్తుతం మిరపలో తామర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉన్నది. నివారణగా డైఫెంతియోరాన్ 1.5 గ్రా. (లేక) సయాంట్రానిలిప్రోల్ 1.2 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మామిడి | • మొగ్గ దశలో వున్న మామిడి పంటలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. మరియు నీటిలో కరుగు గంధకం పొడి 2 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. ఇంకా పూత మొదలవని పక్షంలో పొటాషియం నైట్రేట్ 10 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • పచ్చి పూత దశలో వున్న మామిడి పంటలో ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీటరు (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |